



నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 28, సెప్టెంబర్ 2025


# తరలుతున్నా... చర్యలు సున్నా

**చంద్రుగొండ సూర్య మేజర్:** అక్రమార్కులు ఇసుక తరలిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పై త్రీవ విమర్శలకు దారి తీస్తుంది. ఈ మాఫియాకు అడ్డుకట్టు వేయాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించిన అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై త్రీవ విమర్శలకు దారి తీస్తుంది. ప్రధానంగా మండలంలోని పోకల గూడెం, గానుకపాడు, తుంగారం ,రేపల్లెవాడ, సీతయ్య గూడెం, తదితరు గ్రామాల్లో ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుకను అధిక ధరలకు విక్రయించడంతోపాటు ఇష్టం వచ్చినట్లు ఎప్పుడు పడితే అప్పుడు ఇసుకను రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు వారిపై కన్నెత్తి చూడటం లేదని త్రీవ విమర్శలకు దారి తీస్తుంది. ఇసుక రవాణా చేసే సమయంలో ఇసుక వాహనానికి కొందరు ఎస్కార్ట్ గా వస్తు వారి ఇసుకను దిగుమతి చేస్తున్నారు.

- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
- ఇందిరమ్మ ఇళ్ల పేరిట దోపిడి
- ప్రజావాణి లో ఫిర్యాదు చేయడానికి గ్రామస్తులు రెడీ
- అధికారులు పట్టించుకోకపోతే ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటామంటున్న గ్రామస్తులు

2 లో..

## కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు




2 లో..

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)-** దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించండి

- బస్తి, గ్రామ కూడళ్లల్లో
- విద్యుత్, పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



2 లో..

## ఎదురెదురుగా కారు టిప్పర్ ఢీ



2 లో..

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.** పెనుబల్లి మండలంలో తల్లాడ, దేవరపల్లి జాతీయ రహదారిపై కారు టిప్పర్ ఢీ కొట్టుకున్న ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం కొత్త లంకపల్లి గ్రామానికి చెందిన ధనుంజాచారి మరో ముగ్గురు కారులో వివిఎం బంజర్ కి వెళుతున్నారు.



2 లో..

## గ్రూప్-1 లో డీపీఓ పోస్ట్ సాధించిన నిఖిల

## యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నాం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకులను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు.



2 లో..

# కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు..





జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు మరియు టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళా ఉద్యోగులు అభినందనీయులని ప్రశంసించారు.అలాగే ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగీదారీ' కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రూ 25 లక్షల బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది.ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిసిఒ రుక్మిణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తరలుతున్నా.. చర్యలు సున్న

## - సిండికేట్ గా విక్రయాలు

ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇస్తుంది.ఇల్లు మంజూరైన ప్రొసీడింగ్ పత్రం చూపిస్తే ఆ ఇంటికి అవసరమైన ఇసుక ఉచితంగా కేటాయిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు సైతం షర్మిట్లు ఇస్తున్నారు. ఒక్కో టక్టర్ ఇసుకకు 600 చొప్పున కలెక్టర్ పేరున డిడి తీస్తే ప్రభుత్వం పనులకు ఇసుక కేటాయిస్తున్నారు. కాగా ఇందిరమ్మ ఇళ్ల పేరున కేటాయించిన షర్మిట్లు ప్రభుత్వ పనుల షర్మిట్లు చాటున రెండు మూడు పర్యాయాలు ఇసుక తరలించి మాఫియా సొమ్ము చేసుకుంటుంది.ఇదే ఇసుక టన్నుకు రెండువేల నుంచి 2500 వరకు వినియోగదారులకు విక్రయిస్తున్నారు. ధరలకు విక్రయిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. వీటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎదురెదురుగా కారు టిప్పర్ ఢీ

కారు రామచంద్రరావు బంజర్ గ్రామంవద్దకు చేరుకోగానే వియ్యం బంజర వైపు నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న బొగ్గు టిప్పర్ ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. రెండు వాహనాలు ఓవర్ టెక్ చేసే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం లారీ కిందకు వెళ్ళటంతో పూర్తిగా ధ్వంసం అయింది. జాతీయ రహదారి కావడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచి ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాజమల్లు, వెంకటేశ్వరావు, శ్రీను లు ప్రమాదాన్ని పరిశీలించి క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ ను క్లియర్ చేసి ప్రమాదానికి గురైన రెండు వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేపట్టారు.

# గ్రూప్-1 లో డీపీఓ పోస్ట్ సాధించిన నిఖిల

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని గోవిందాపురం-ఏ గ్రామానికి చెందిన భాగం రాము, గీతాదేవి ల తనయురాలు భాగం నిఖిల ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ పరీక్ష ఫలితాల్లో డిపిఓ పోస్టును సాధించి తన సత్తా చాటింది. నిఖిల కృష్ణాజిల్లాలోని కొండపల్లి లోని డీఏవి పబ్లిక్ స్కూల్ లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు, విజయవాడ లోని నారాయణ కాలేజీలో ఇంటర్ ను, నారాయణ ఐఏఎస్ అకాడమీలో బ్యాచిలర్ డిగ్రీ ని, దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసింది. నిఖిల యుజిసి నెట్ పరీక్ష రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కూడా సాధించింది. తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్రంలో 92వ ర్యాంకు సాధించి జిల్లా పంచాయతీ అధికారి పోస్ట్ కు ఎంపికైంది. గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం నిఖిల గ్రూప్-1 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటి డిప%ొ

# పంట నష్టపోయిన రైతుకు రెండు లక్షలు పరిహారం చెల్లించాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-పంట నష్టం చేసిన ఫారెస్ట్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక జిల్లా కార్యవర్గ సభ్యులు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఊకే నాగేశ్వరరావు పత్తి పంట దగ్గరికి సిపిఐ, నాయకులు వెళ్లి మొక్కలు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రెండు ఎకరాల పత్తి చేను పంటను అటవీశాఖ సిబ్బంది బుధవారం దౌర్జన్యంగా అర్ధరాత్రి ధ్వంసం చేయడం అన్యాయమని, గత 20 ఏళ్ల నుండి సాగులో ఉన్న రైతు పత్తి చేను పంట ఫారెస్ట్ అధికారులు పీకేయడం అనగారిక చర్య అని మండిపడ్డారు. పంట నష్టపోయిన రైతుకు రూ 2 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం,గుంతోజు శివ, సిపిఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించండి

**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులు, నదులు, కాల్వలకు సంబందించిన బతుకమ్మ ఘాట్లలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామపంచాయతి, పోలిసు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో అయన ఫోన్లో తగుసూచనలు, సలహాలు అందించారు. ఘాట్లలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా అత్యవసర నిర్మాణాలు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశించారు. పోలిసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. బతుకమ్మ ఆటలు ఆడే గ్రామ, బస్తి సెంటర్లలో, దుర్గామాత మంటపాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ముర్రేడు వాగు ప్రధాన బతుకమ్మ ఘాట్ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో పనులు పూర్తవుతాయని కూనంనేని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.. జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 28, సెప్టెంబర్ 2025

# ఉద్యమ కొండ - కొండా లక్ష్మణ్ బాపూజీ



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- భారతదేశ స్వాతంత్ర సమరయోధులు, నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖులైన నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖులైన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఉద్యమకొండ, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, మండలం మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ మాట్లాడుతూ ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం కొండా లక్ష్మణ్ బాపూజీ అని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చి దేశం అంతట ప్రజలు ఆనందోత్సవాలలో పాల్గొన్నప్పటికీ తెలంగాణ ప్రజలు నిత్యం నిజాం ఆకృత్యాలకు లోనై ఉండటాన్ని చూసి విమోచన ఉద్యమంలో పోరాడి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పై, పౌర హక్కులపై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న రోజుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షుడిగా సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి ప్రజాచైతన్య కార్యక్రమాలు రూపొందించారని గుర్తు చేసుకున్నారు. తొలి,మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించే తొలినాళ్లలో సమైక్యవాది అయినప్పటికీ ఆంధ్ర పాలకుల వివక్షణ స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకొని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారని, 1996 నుండి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచారని, 2001 ఏప్రిల్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలోనే టీఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకుందని, జై తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారని పేర్కొన్నారు. అయన సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం, తొలి ముఖ్యమంత్రికేసీఆర్ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా ప్రకటించి ప్రతిఏటా ఘనంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె. శీను, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, సోషల్ మీడియా మరియు యువజన నాయకులు గిన్నారపు రాజేష్,సత్తాల హరికృష్ణ,కొండూ రవి కాంత్, ఇల్లందు పట్టణ నాయకులు బొడ్డుపల్లి సతీష్, మీరజాబేగ, బజారు సత్యనారాయణ, ఇల్లందు మండల పూదూరి లక్ష్మీనారాయణ, ఈశ్వర్, గైని శ్రీహరి, లోడుంగి రాహుల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల కేంద్రంలోని మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ వద్ద దసరా వేడుకలలో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారిని బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గత ఐదు రోజులుగా భక్తులచే పూజలు అందుకుంటున్న అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమంలోనే అమ్మవారి మండపానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు ఘనంగా స్వాగతించి ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ దిశలోనే అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో మెచ్చా పాల్గొని ఆయనే స్వయంగా వడ్డించి భక్తులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చాతో పాటు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, యాదవ సంఘం నాయకుడు పాకనాటి శ్రీనివాసరావు, దారా జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

**-యార్లగడ్డ శ్రీనివాసరావును పరామర్శించిన మెచ్చా**



అనారోగ్య కారణంగా శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావును మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండల కేంద్రంలోని శ్రీను నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు పూర్తిగా కోలుకునే వరకు ఇంటిపట్టునే ఉండాలని ఆయన సూచించారు. పరామర్శించిన వారిలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు అర్పించిన టీఆర్ఎస్ శ్రేణులు




ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక నాయకులు దిండిగాల రాజేందర్ నాయకత్వంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలో పురుడుపోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలకు ఆయన ప్రత్యక్ష సాక్షి. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించి, ఎలుగెత్తి చాటిన అతి తక్కువమంది నాయకుల్లో అగ్రగణ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ. మూడు తరాల ఉద్యమ వారధి బాపూజీ. దేశ స్వాతంత్ర్యం కోసం, నిజాం విముక్త తెలంగాణ కోసం, ప్రత్యేక తెలంగాణ అవతరణ కోసం నినదించిన నిప్పుల గొంతుక ఆయన. 96 ఏళ్ల వయసులోనూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాడారు. తెలంగాణ గడ్డమీద పుట్టి, దేశ చరిత్ర పుటలకెక్కిన మహానుభావులలో ఒకడిగా బాపూజీ చిరస్మరణీయుడు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుదర్శన రంగనాథ్, ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఎర్రబెల్లి కృష్ణయ్య, దేరంగుల కోసం, రాచపల్లి శీను, మూలగుండ్ల ఉపేందర్,,ఎండి జబ్బార్,సన రాజేష్,నారపాక వసంత్, తుంగపల్లి మహేష్, లలిత్ కుమార్ పాసి,కిషన్ లాల్ పాసి,, సుందర గిరి శీను. పరిక పల్లి రవి, గడ్డి శీను, బాబా, రాము, నారపాక యాకయ్య, మునిగంటి శివ, వడ్డేపల్లి నిఖిల్,సర్వేవేష్ ఆటో, కమురు, ఖాజా, బజారు సత్యనారాయణ, చిన్నారి,ఆయుష్ పాసి,ముజు భాయ్, రాంలాల్ పాసి, మహిళా నాయకులు,ఎస్ కే బిబి, నూర్జహాన్ , మదర్ బి, ఉమా, బొపి భాగ్య, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**-ఉత్సాహంగా పాల్గొన్న కళాశాల విద్యార్థినిలు**



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)- స్థానిక 15వ అవార్డులోని సాహితీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను శనివారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిగ్రీ విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతకమ్మ పాటలను ఆలపించారు. తంగేడు, కలవ పువ్వులు, గోగి ఇతర పువ్వులతో పేర్చిన బతుకమ్మలను ఓచోట పెట్టి చప్పట్లు కొట్టుకుంటూ చుట్టూ తిరుగుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ వేణు అధ్యాపకులు నరేష్, కృష్ణ, అర్జున్, ప్రభాకర్ ,స్వాతి సమైక్య తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ ప్రాంతం ముంపుకు కారణం ప్రభుత్వ అధికారులే

**-ముంపుకు గురి కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి**

**-బిఆర్ఎస్ మండల కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్**



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే రామాలయం ప్రాంతాన్ని గోదావరి వరద ముంచిందని భద్రాచలం బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ అన్నారు. ఎడతెరిపి లేకుండా గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం అలర్ట్‌గా ఉండి



బాధ్యతగా పనిచేయవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే రామాలయం విస్తా కాంప్లెక్స్, నిత్య అన్నదాన సత్రం ప్రాంతము వరద ముంపుకు గురైందని ఆయన ద్విజమెత్తారు. భద్రాచలం పట్టణ లోతట్టు ప్రాంతాల ప్రజల పట్ల ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా నిధులు కేటాయించి కరకట్ట నిర్మాణం, పట్టణంలోని బ్యాక్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే రామాలయం విస్తా కాంప్లెక్స్ ముంపు

**-ముంపుకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**

**-సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ..**



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)- గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తో గోదావరి వరద క్రమంగా పెరుగుతున్న అలర్ట్ గా ఉండవలసిన ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా విస్తా కాంప్లెక్స్, నిత్య అన్నదాన సత్రం ముంపుకు గురయ్యాయని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. కలకట్ట స్లూయిజులు, పట్టణ డ్రైనేజ్ బ్యాక్ వాటర్ సమస్యతో ముంపుకు సంబంధించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని, ఫలితంగానే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు కేటాయించి కలకట్ట అభివృద్ధి తో పాటు పట్టణంలోని బ్యాక్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# నిరు పేదల పట్ల అధికారులకు ఇంత చిన్న చూపా

- -సమస్యల వలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వాసులు..
- - పట్టించుకోనిఅధికారులు.. నిండిపోయిన సెప్టిక్ ట్యాంకులు
- - రోగాల పాలవుతున్న డబల్ బెడ్ రూమ్ వాసులు..
- - చేతులెత్తేసిన ఐటీడీఏ గ్రామపంచాయతీ అధికారులు
- -సిపిఎం సర్వేలో వెల్లడించిన ప్రజలు గోడు
- -ఐటీడీఏ,గ్రామపంచాయతీ అధికారులకు పలు సమస్యలతో కూడిన మెమోరాండం అందజేత



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్‌న్యూస్)** –పేద ప్రజలు అంటే ప్రభుత్వ అధికారులకు ఇంత చిన్నచూపా అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు.మను బోతుల చెరువు ప్రాంతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.అయ్యప్ప కాలనీ, కొత్త కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను అభివృద్ధి పేరుతో ఇండ్ల నుండి ఖాళీ చేయించి మనుబోతుల చెరువు దగ్గర అరకొర వసతులతో నిర్మాణం చేపట్టి న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిఅధికారులు చేతులు దులుపుకున్నారు.అద్వాన్నంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రజలు ఎలా నివసిస్తారని పేదలంటే ఇంత చిన్నచూపా.. ప్రభుత్వ అధికారులకు అని విరస్కపడ్డారు. సిపిఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమాల నేపథ్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతాన్ని సందర్శించారు.ఈ క్రమంలో సిపిఎం బృందం ముందు ప్రజలు తమ గోడును విన్నవించుకున్నారని తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అన్నింటికి కలిపి డ్రైనేజీతో పాటు సెప్టిక్ ట్యాంకు లింకు కలపడంతో సెప్టిక్ ట్యాంక్ నిండి పొర్లుతోందని దుర్వాసన దోమల బెడదతో మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని వారు వాపోయారు. ప్రధానంగా మనుబోతుల చెరువు ఇ బ్లాక్ కు రోడ్లు, వీధిలైట్లు వేయలేదని తెలిపారు.దీని కారణంగా వేల రూపాయల్లో కరెంటు బిల్లులు వస్తున్నాయని తెలిపారు.సిపిఎం బృందం దృష్టికి వచ్చిన పేదల సమస్యలపై సిపిఎం ఐటీడీఏ పీవోకు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ కు డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని పలు సమస్యలతో కూడిన మెమొరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, స్థానికులు భద్రమ్మ, కుమారి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళతో పేదల కళ్ళలో ఆనందం

- - టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
- - ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన





**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)** – అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు తెలిపారు.మండలపరిధిలోని సింగభూపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మంచినీళ్ల జెన్ని ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. కావాలనే కొందరు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాద్ధాంతాలు చేస్తున్నారని అలాంటి వారు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకొని నాశనం చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ హయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిని చూడాలన్నారు. ఎంపి రామసహాయం, ఎంపి రేణుక చౌదరి కూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు మంజూరు చేయించిన విషయాన్ని పునరుద్ఘాటించారు.గత పది ఏళ్లలో అర్హులకు రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, సింగభూపాలం నాయకులు బైరు సాంబయ్య, పొదిల శ్రీను, చెవుల శ్రీను, కిన్నెర వెంకన్న, బూర్గు ప్రసాద్, పాల్గొన్నారు.

## డిడి మణెమ్మ హైదరాబాదుకు బదిలీ



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం భద్రాచలంలో డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మణెమ్మకు జాయింట్ డైరెక్టర్ గా ఉద్యోగొన్నతి లభించడంతో హైదరాబాదు గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ప్లానింగ్ విభాగంకు ఆమె బదిలీపై వెళ్లారు.ఈ నెల 30న పదవీ విరమణ పొందుతున్న జెడి మణెమ్మను ఏటిడిఓ అశోక్ కుమార్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జెడి మణెమ్మ మాట్లాడుతూ 1991 వ సంవత్సరంలో వార్డెన్ గా ఉద్యోగంలో చేరి వివిధ జిల్లాలలో ఏటీడీవోగా పనిచేస్తూ నూతనంగా జిల్లాలు ఏర్పడిన సమయంలో కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా విధులు నిర్వహించానని, 2023 జూలై 28న భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా రావడం జరిగిందని, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు జాయిన్ డైరెక్టర్గా ఉద్యోగోన్నతి పొంది 22 సెప్టెంబర్ కమిషనర్ కార్యాలయం హైదరాబాదులో విధులలో చేరడం జరిగిందని అన్నారు. భద్రాచలం ఐటిఐఏ లో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరూ నాకు సహా కారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## సౌత్ జోన్ అథ్లెటిక్స్ లో పథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

**-అభినందించిన జిల్లా కలెక్టర్**



చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో నాగార్జున యూనివర్సిటీ స్టేడియంలో జరిగిన 36వ సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 పోటీలో జావలిన్ త్రో లో భద్రాద్రి జిల్లాకు చెందిన బి పృధ్వీక రజిత పథకం, షేక్ అమ్రిష్ కాశ్య పథకం సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ జితేష్ జితేష్ పాటిల్ శనివారం అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ మహీధర్, కోచ్ నాగేందర్, గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలు చేసిన నాగాసీతారాములు



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని కారుకొండ రామవరంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల పవన్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేసారు.ఈ క్రమంలో శనివారం మండప కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంతరం అయన మాట్లాడుతూ పండుగలు ఐకమత్యానికి, ఆధ్యాత్మికత కు నిలయాలు అని అన్నారు. మండవ కమిటీ ఆధ్వర్యంలో నాగా సీతారాములకు శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంవిధాన్ బచావ్ కమిటీ సభ్యులు ఏనుగుల.అర్జునరావు, వెంగళరావు, సతీష్, ఓబీసీ కొత్తగూడెం అధ్యక్షులు జయప్రకాశ్, సెక్రటరీ బొబ్బాల.వెంకట యాదవ్, రమేష్,లక్ష్మణ్ ,రేవంత్, మండప కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దమ్మపేటలో అమ్మవారి మండపం వద్ద మహా అన్నదానం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ రోడ్డులోని మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు కాంప్లెక్స్‌లో గత ఐదు రోజులుగా జరుగుతున్న దసరా వేడుక సంబరాలలో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద శనివారం స్థానికుల సహకారంతో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహా అన్నదాన కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000 మంది భక్తులు అన్న ప్రసాదములను స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో పాల్వంచ రోడ్డు కిక్కిరిసింది భక్తుల రద్దీకి వాహనదారులు స్వల్ప ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులవుతోపాటు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా యుగంధర్, మురహరి నాగరాజు, కందుకూరి సాయి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## 18వ డివిజన్లో దేవీ నవరాత్రులు పునస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



18వ డివిజన్ శ్రీ సీతారామ నగర్:శ్రీ శ్రీ శ్రీ దేవిశరన్న రాత్రి మహొత్సవాల సందర్భంగా శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో రోడ్ నెం 4లో ప్రత్యేక పూజలు, అన్నప్రసాదం (అన్నదా నం) కార్యక్రమం నిర్వహించారు. కమిటీ నిర్వాహక సభ్యులు బండారు శ్రీనివాసరావు, ఉమా లత, వాకధాని లక్ష్మయ్య, అన్నపూర్ణ, శకుంతల, సింధుజ, జయ, కృష్ణవేణి, సుధా, ఉష, పద్మ, నిర్మల, శ్రీదేవి, అరుణ, స్వరాజ్యం, అనిత, సరిత, సునీత, కవిత, రజినీ తదితరులు అమ్మవారి పూజ అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ అన్నదానాన్ని ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మగ్బుల్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్సనల్ %ూా% రవికిరణ్, పార్టీ నగర ప్రచార కార్యదర్శి షకీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర నాయకులు కందాల వీరేందర్, ఉస్మాన్, వెంకట్, పిట్టల తిరుమల్,అఫ్రోజ్, మాధవి, ప్రవీణ్ తదితరులు పాల్గొని, దేవిశరన్న మహొత్సవాలకు విశేష విజయాన్ని కాంక్షించారు.

## 47, 48 డివిజన్లో శ్రీ మాతా ఉత్సవ కమిటీ శ్రీ శివ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ కార్పొరేట్ తోట రామారావు!

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



దేవి శరన్నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా 47,48 డివిజన్లో శ్రీ మాతా ఉత్సవ కమిటీ, శ్రీ శివ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్ర ˇమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదలు అందించి అమ్మవారి దీవెనలతో మన కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటూ దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ మహిళా భక్తులకు కుంకుమ పూజ చిన్న పిల్లలకు సరస్వతి పూజ, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భయ్యా నరేష్, సారిక ఉమారాణి, మారేపల్లి శ్రావణి, మేచిన కృష్ణకుమారి, ఉప్పరి అనిత, కోలా స్రవంతి, బాపనపల్లి ఉదయ్, కనిశెట్టి శ్రీనివాసరావు, మారేపల్లి రాజు, వల బజ్జి రాజు మరియు బి ఆర్ఎస్ నాయకులు తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సంక్షేమ పథకాలు అమలు

### -ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్









బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని రాష్ట్ర సంపదను దోసుకొని తిన్నారని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆరోపించారు. శనివారం కామేపల్లి రైతు వేదికలో జరిగిన కళ్యాణ లక్ష్మి , సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని కులాలు, వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని వెల్లడించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజలకు మాయమాటలు చెప్పి భూతల స్వర్గం చూపించారని కనీసం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్ర వైఫల్యం చెందారని విమర్శించారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ను ఆయన ప్రారంభించారు. తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం, గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ గోపిరెడ్డి, దేవండ్ల రామకృష్ణ, బొడ్డు లక్ష్మీ నారాయణ,చల్లా మల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశవాహుల ఆశలపై నీళ్లు

### -ఖరారైన ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్ లు..?

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



జడ్పిటిసి, ఎంపిపి రిజర్వేషన్ లు ఖరారు అయ్యాయన్న వార్తలు చక్కర్లు కొట్టడంతో కొందరుఆశ వాహుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయ్యిందని ఆ నోట ఈ నోట వినిపిస్తుంది. ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తుతుంది. అందులో భాగంగా ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. పెనుబల్లి ఎంపీపీ స్థానాన్ని యస్టి జనరల్ కు కేటాయించారు. జడ్పీటీసీ స్థానాన్ని బిసి మహిళ కు కేటాయించారు. మండలంలో మొత్తం ఓట్లు 43 వేల 873 ఓట్లు ఉండగా మహిళలు 22 వేల 531ఓట్లు, పురుషులు 21 వేల 342 ఓట్లు ఉన్నాయి. మండలం లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బి ఆర్ యస్ లో రెండు ప్రధాన పదవులు ఎంపీపీ, జడ్పీటీసీ లు దక్కించుకునేందుకు ఆశావాహులు చాలా మంది ఎదురు చూసారు. ఇందులో ఎక్కువగా పురుషులు ఆ పదవులు కోసం అనేక ఎత్తుగడలు పైరవీలు ముఖ్య నాయకుల వద్ద హామీలు తీసుకున్నట్లు సమాచారం. కానీ ఆశావాహుల అశలు అడియాసలు అయ్యాయని ఆవేదన చేందుతున్నారు. ఎంపీపీ యస్ టి కి కేటాయించటం అందులో రెండు ఎంపీటీసీలు మాత్రమే రిజర్వేషన్ కావటంతో స్థానికంగా కాకుండా వేరే స్థానాల్లో పోటీ అంటే ఇబ్బంది గానే ఉంటుందని నిరాశ వ్యక్తం చేసున్నారు. బలమైన నాయకులు, మండలంలో పేరున్న నాయకుల ఆర్థికంగా బలం ఉండి ప్రజల్లో పేరున్న నాయకుల కోసం గెలుపు గుర్రాల కోసం ప్రధాన పార్టీలు వెతుకులాట మొదలు పెట్టినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల అభివృద్ధి కార్యాల యంలో పెనుబల్లి మండలం లోని 33 గ్రామపంచాయతీల వార్డు మెంబర్ల మహిళా రిజర్వేషన్లను 4:2 పద్ధతిలో అధికారులు లాటరీ ద్వారా రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో ప్రకటించారు. కొన్ని గ్రామాలలోని రిజర్వేషన్ ప్రక్రియ సంతృప్తి కరంగా లేవని కొన్ని గ్రామాల నాయకులు పెదవి విరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎంపిఒ, వివిధ గ్రామాల రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రిజర్వేషన్ ప్రక్రియ అధికారికంగా ప్రకటించవలసి ఉంది.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :



మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, డిప్లొమా, యంబిఎ విద్యార్థినీ,విద్యార్థులు మరియు మహిళాసాధి కారతసంస్థ సంయుక్తాధ్వా ర్యంలో బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క జాము అయ్యే చందమామ వంటి పాటలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ వస్త్రధారణతో బతుకమ్మలకు నైవేద్యం సమర్పించారు. సంప్రదాయ అలంకరణలతో బతుకమ్మలతో కళాశాల నిండిపోయింది. ఈ సందర్భముగా కళాశాలలో సంతోషంగా, ఉత్సహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా బతుకమ్మ పండుగను కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు.మహిళా ఉద్యోగినీలు జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయంగా కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు ,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి రేసులో మూడ్ సురేష్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



అతి చిన్న వయసులోనే రాజకీయ చాణిక్యుడు గా గుర్తింపు తెచ్చుకున్న మూడు సురేష్ నాయక్ కొనిజర్ల మండల జడ్పిటిసి రేసులో ఉండే అవకాశం ఎక్కువ కనిపిస్తుంది. పాలకుల సహాయ సహకారలతో మండల పరిధిలోని రాజ్యతండా గ్రామ అభివృద్ధి ప్రదాతగా నిలిచారు. విద్యావంతుడు సామాజిక సేవ కార్యకర్త పేరున్న తను చిన్న వయసులోనే గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ సర్పంచిగా పోటీపడి ప్రత్యర్థి పై గెలిచి ఔరా అనిపించుకున్నాడు. నాటినుండి పదవి కాలం పూర్తి అయ్యేంతవరకు గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని భావించిన తను సుమారుగా ఐదారు కోట్లు వ్యయంతో అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో సన్నిహితంగా ఉంటూ కలివిడిగా ఉండే తను అందరిలో ఒకడిగా అందరు వాడిగా భావన చెందుతూ వివాద రహితుడుగా గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్న అంటూ తన వంతు పరిష్కరించేందుకు కృషి చేసేవాడు. పార్టీలకు అతీతంగా కులమతాలు కతీతంగా ఉండే మూడ్ సురేష్ పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లాకు అతి సమీపంలో ఉన్న రాజ్య తండాగ్రామాని జాతీయ రోడ్డు కోతవేటు దూరములో ఉన్నది. గత కొన్నేళ్లుగా పెండింగుల ఉన్న జన్మభూమి రోడ్డు ను బీటీ రోడ్డుగా రూపాంతరం చేసి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే సహకారంతో ఆనాడు బిటి రోడ్డు నిర్మాణానికి తను కృషి చేశారు. రాజ్య తండ గ్రామానికి మండలంలోని గుర్తింపు ఉంది.గతంలో కూడా తెలుగుదేశం పార్టీ తరపున ఓ అభ్యర్థి పోటీ చేసి గెలుపొందాడు. ఈ నేపథ్యంలోనే యువకుడుగా ఉన్న మాజీ సర్పంచ్ మూడ్ సురేష్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పలుసామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించేవారు.తనకు గ్రామ ప్రజల అండదండలు ఉన్నాయని వారితోపాటు జిల్లాలో ఉన్న మంత్రులు సహకారం తో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ఆశీస్సులు ఉన్నాయని, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం అవకాశం కల్పిస్తే జడ్పిటిసిగా పోటీ చేయుటకు తను సిద్ధంగా ఉన్నట్లు గెలిచే అవకాశాలు లేకపోలేదు. జడ్పిటిసి ఎస్టి అభ్యర్థిగా పోటీ చేసేందుకు తను సంసిద్ధంగా ఉన్నారు.

## చెక్ పోస్ట్ లు ఉన్నా... ఆంధ్ర నుంచి దర్జాగా అక్రమ ఇసుక తోలకాలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
ఆంధ్రా నుంచి తెలంగాణాకు అక్రమ మార్గంలో వస్తున్న ఇసుక తోలకాలకు అడ్డుకట్ట వేసేందుకు ఖమ్మం పోలీసు కమీషనర్ ఆంధ్రా సరిహద్దు గ్రామాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఇందులో బాగంగా మండలంలోని మోటమర్రి, గోవిందాపురం(ఎ), బోనకల్.. చొప్పకట్లపాలెం గ్రామాలల్లో సరిహద్దు చెక్ పోస్టులను నాలుగు రోజుల క్రితం ఏర్పాటు చేశారు. ఐనా పట్టించుకోని అక్రమార్కులు రాత్రింబవళ్లు చెక్ పోస్ట్ లు ఉన్నా అక్రమ తోలకాలు యదేచ్చగా కొనసాగిస్తున్నారని వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రాలోని పొలంపల్లి ఇసుక రేవు నుంచి పెంట్యాలవారిగూడెం మీదుగా శనివారం మండల పరిదిలోని చొప్పకట్లపాలెం గ్రామంలోకి వచ్చిన ఇసుక లోడింగ్ ట్రాక్టర్ అన్లోడ్ చేసి వస్తున్న ప్పుడు ఎస్ఐ పొదిల. వెంకన్న పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆంధ్రాలోని లింగాల, పొలంపల్లి, పెనుగంచిప్రోలు ఇసుక రేవుల నుంచి గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక తోలకాలకు అడ్డు అదువు లేకుండా పోతుందని, చెక్ పోస్ట్ లు ఉన్నా అక్రమ తోలకాలు ఆగడం లేదని, ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పి బాహాటంగానే తోలుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పాడి రైతు ఇంట అరుదైన ఘటన

**–ఒకే ఈతకు రెండు దూడలకు జన్మ నిచ్చిన గేదె**

**–చూసేందుకు క్యూ కదుతున్న జనం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలంలో ఆరుదైన వింత చోటు చేసుకుంది. ఒక గేద ఒకే ఈతలో రెండు దూడలకు జన్మ నిచ్చింది. పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామంలో సుంకర సత్యనారాయణ, వెంకట నరసమ్మ అనే రైతు ఐదు సంవత్సరాలుగా ఒక పాడి గేదెను సాదుకుంటున్నారు. ఈ క్రమంలో శు క్రవారం రాత్రి ఒకే ఈతలో మగ, ఆడ రెండు దూడలను ఈని గేదె, రెండు దూడలు ఆరోగ్యంగా ఉండటం అందరిని ఆశ్చర్యపరిచింది. ఒక గేదె ఒకే ఈతలో రెండు దూడలకు ఈనడం గతంలో ఎప్పుడు చూడలేదని, వినలేదని స్థానిక ప్రజలు అంటున్నారు.రెండు దూడలను ఈనడం వింతగా భావించి వాటిని చూసేందుకు స్థానిక గ్రామస్థులతో పాటు పక్క గ్రామాల నుండి క్యూ కదుతున్నారు. ఒకే ఈతలో రెండు దూడలు పుట్టడంతో గేదె యజమానులు, వారి కుటుంబ సభ్యులు అనందం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ సంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ నెహ్రు ఆధ్వర్యంలో నిర్వహిచారు. అధ్యాపకులు, విద్యార్థులు రంగు, రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటాపాటల్లో పాల్గొన్నారు. అనంతరంస్థానిక చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఏవో సాంబ, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ(ఎం) సిద్ధం

**–సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:–**
నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులను స్థానిక ఎన్నికల్లో ప్రజలు గెలిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ(ఎం) పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. శనివారం సిపిఐ(ఎం) వైరా మండల కమిటీ సమావేశం స్థానిక బోడెపూడి భవనంలో డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడం వలన స్థానిక సంస్థలకు పాలక మండలి లేక అధికారుల పరిపాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారు అయ్యాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపించారని విమర్శించారు. అన్ని గ్రామాల్లో, మండలాల్లో సిపిఎం ఆధ్వర్యంలో సమస్యలపై సర్వేలు నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలు వద్ద సమస్యలు పరిష్కరించాలని ప్రజల పక్షాన పోరాడిందని, భవిష్యత్తులో కూడా పోరాడుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై, స్థానిక సమస్యలపై పోరాడుతున్న సిపిఎంను ప్రజలు బలపర్చాలని, ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలను ప్రశ్నించి పోరాడి నిధులు సాధించాలంటే సిపిఎం గెలవడమే మార్గమని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎన్నికలకు సిపిఎం శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజల మద్దతును కూడగట్టాలని కోరారు. సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, మండల నాయకులు బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, మేడా శారాబంది, షేక్ మజీద్, శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ

**–ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.**






**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలతో అందంగా అలంకరించిన వివిధ రకాల బతుకమ్మలను తయారు చేసి, మహిళలు పాటలు పాడుతూ నృత్యాలను చేస్తూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక, పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడబిడ్డల ఆరాధనకు, ఆనందానికి చిహ్నమని, ఈ పండుగ ప్రకృతిని, పూల అందాన్ని స్మరింపజేస్తుందని, విద్యార్థులు ఇలాంటి పండుగలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందకరమని, సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా మన సంస్కృతిని తరతరాలకు అందించవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని,



పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతిని గౌరవించే మన సంప్రదాయానికి గుర్తు అని, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, సాంప్రదాయ పాటలు, నృత్యాలతో కళాశాల వాతావరణాన్ని ఆనందోత్సాహాలతో నింపారు. ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో సమాజం పట్ల అనుబంధాన్ని, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కేవలం సాంప్రదాయ వేడుక మాత్రమే కాకుండా, ప్రకృతిని, పూలను గౌరవించే, సాంస్కృతిక పరిరక్షణకు ప్రతీక. విద్యార్థులు ఇలాంటి సంప్రదాయాలలో పాల్గొనడం ద్వారా మన సంస్కృతిని అవగాహన చేసుకుంటారు, గౌరవిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, అధ్యాపకులు, కల్చరల్ ఇంచార్జ్, స్పోర్ట్స్ ఇన్చార్జ్, మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుక్కలను ప్రేమిద్దాం.. రేబీస్ రాకుండా చూసుకుందాం.. నేడు ప్రపంచ రేబీస్ డే




**మధిర సూర్య మెజర్ న్యూస్ :**
ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న జరుపుకుంటారు. ఈ రోజున, మానవ మరియు జంతు రాబిస్ వ్యాధిని నివారించడానికి మరియు నియంత్రించడానికి అవగాహన పెంచుతారు. దీనికి కారణం, ఈ రోజున మొదటి రాబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన లూయిస్ పాశ్చర్ వర్ధంతి . ప్రపంచ రాబిస్ దినోత్సవం యొక్క లక్ష్యాలు రాబిస్ వ్యాధిపై అవగాహన పెంచడం రాబిస్ వ్యాధిని నియంత్రించడానికి మరియు నివారించడానికిప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలను ప్రోత్సహించడం.రాబిస్ వ్యాధిని నిర్మూలించడంలో పురోగతిని హైలైట్ చేయడం.రాబిస్ వ్యాధిని ఎదుర్కోవడంలో ప్రజలు, సంఘాలు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం. ఎందుకు సెప్టెంబర్ 28...? ప్రసిద్ధ ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్, రాబిస్ కు మొదటి ప్రభావవంతమైన వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు. ఆయన మరణించిన రోజునే ప్రపంచ రాబిస్ దినోత్సవంగా గుర్తించారు. ప్రపంచ రాబిస్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత ??ఇది ప్రపంచవ్యాప్తంగా రాబిస్ వ్యాధిపై అవగాహన పెంచడానికి ఒక ప్రధాన వేదిక. అంతర్జాతీయ సంస్థల సహకారంతో, రాబిస్ వ్యాధి నియంత్రణ చర్యలను సమన్వయం చేస్తుంది.ప్రజలు మరియు సంఘాలు కలిసి పనిచేయాలని, రాబిస్ వ్యాధిని నిర్మూలించడానికి కృషి చేయాలని కోరుతుంది.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ....

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపయనంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన





పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్ర ్మాలను విజయవంతంగా అమలుచే యాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరిం చుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, పద్మశాలి కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మరాజేశ్వర రావు, జిల్లా లక్ష్మినారాయణ, పెండెం జనార్ధన్, వెలిగేటి చంద్ర మోహన్, బందారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, కోరుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గద్ద సునీత, వింజమూరి సంధ్యారాణి, గజ్జెల్లి వెంకన్న, తాటి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మోడెపల్లి కృష్ణమాచారి, కత్తి నెహ్రూ గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, కమర్తపు గోపాలరావు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలి..

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బౌద్ధ స్థూపం సందర్శన అనంతరం పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ను ఖరారు చేసి నెల రోజులలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బౌద్ధ క్షేత్రంలోని సంరక్షణ పనులు చేపట్టడానికి 50 లక్షల రూపాయలను రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని అన్నారు. అంతకు ముందు రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని, ఈ సందర్శనలో భాగంగా బౌద్ధ క్షేత్రం వద్ద పురావస్తు శాఖ, పర్యాటక శాఖ చేపడుతున్న సంరక్షణ పనులను ముందుకు తీసుకుపోయే విధంగా బౌద్ధ క్షేత్రంలోని మాస్టర్ ప్లాన్లను ఆమోదం పొందటానికి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలోని బౌద్ధ క్షేత్రం యొక్క మహా స్థూప విహారాలు, చైత్యాలు బయలు పడిన విధానాన్ని గమనించడం జరిగిందని, పనులు ఎక్కడ చేపట్టాలి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, ఈ బౌద్ధ క్షేత్రంలోని పురావస్తు శాఖ 1970 నుంచి 1990 వరకు అనేక దఫాలుగా త్రవ్వకాలను చేపట్టడం జరిగిందని, ఈ త్రవ్వకాల్లోని మహాస్థూప చిత్రాలు, విహారాలు వీటితో పాటు కాయిన్స్ బిట్స్ బుద్ధ విగ్రహాలు బయటపడ్డాయని అన్నారు. ఫస్టు బీసీ నుంచి ఫోర్త్ సెంచరీ, శాతవాహన ఇక్ష్వాకుల విష్ణు కుండీలకు, కాలాలకు శాతవాహన ఇక్ష్వాకు విష్ణు కుండీలకు సంబంధించినవి ఈ త్రవ్వకాల్లో బయట పడిన వస్తువులను అన్నిటిని కూడా ఒక సైట్ మ్యూజియంగా ఈ బౌద్ధ క్షేత్రం దగ్గర ఏర్పాటు చేయాలని డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు పి. నాగ రాజు, నర్సింగ్ సహాయ సంచాలకులు బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 200 కిలోల గంజాయి దహనం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 200 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ లా%ఽ%అర్డర్ పర్యవేక్షణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో నిర్వీర్యం చేశారు. ఖమ్మం వన్ టౌన్, ఖమ్మం టూ టౌన్, ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం రూరల్, కూసుమంచి, వి.యం.బంజారా, కారేపల్లి, పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ సిఐ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమా రు 11 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు రంగారెడ్డి జిల్లా మణికొండ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మండలానికి చెందిన సివిల్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 11 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను " 2" లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హెూల్డర్ అయిన లక్కీ రెడ్డి హరి ప్రసాద్ రెడ్డి ని , 44 సం. ని గుర్తించి రంగారెడ్డి జిల్లా మణికొండ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు..

ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, CH.R.V. ఫణిందర్ గారిని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఎస్సైలు రంజిత్ కుమార్ మరియు విజయకుమార్ లను, కానిస్టేబుల్స్ కృష్ణా రావు మరియు కిషన్ రావు లను మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం C.P. శ్రీ, సునీల్ దత్, IPS గారు అభినందించారు.

# మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని 7 వ వార్డ్ గుర్రాలపాడు కి చెందిన మున్సిపాలిటీ లో పని చేస్తూ ఇటీవల కాలు కోల్పోయిన పగిళ్ల. ఉపేందర్ (58) విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వారి స్వగృహనికి వెళ్లి వారిని కలిసి వారి కుటుంబాన్నీ పరామర్శించి వారికి 5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి. భద్రకాలి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బొల్లం. నాగయ్య, శ్రీనివాస్, గోపి, వెంపటి. వెంకన్న, సురేష్ రెడ్డి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

## - ఆడిపాడిన మహిళలు..అలరించిన చిన్నారుల కోలాట నృత్యాలు
## - బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలు అభివృద్ధి పథంలో సాగాలి





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-
భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, జీవనాడిగా ప్రతీ ఏటా జరుపుకునే బతుకమ్మను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసి అరుణ పతాకం ఎగురుతుండగా నృత్యాలు చేశారు. చిన్నారులు చేసిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు ఎస్ కే సాబీర్ పాషా, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుక అద్దం పడుతుందని, మహిళలంతా ఒక వేదిక వద్దకు చేరుకుని పండుగ వాతావరణంలో ఐక్యతను చాటడం అభినందనీయం అన్నారు. ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ వేడుక వాతావరణంలో ఆరోగ్య కరమైన పలు మార్పులను తీసుకొస్తుందని తెలిపారు. బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలంతా ఆర్థికాభివృద్ధి సాధించాలని, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలు అక్రమాలపై భారతజాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి తోటి మహిళలకు అండగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జివి మాల్‌లో బతుకమ్మ సంబరాలు

## -ఆట..పాటలతో అలరించిన మహిళ సిబ్బంది





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-
అత్యంత భక్తి శ్రద్ధలతో ఆట, పాటలతో మహిళలు వైభవంగా తెలంగాణాలో జరుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ. తీరొక్క పూలతో ఒక్కో రోజు.. ఒక్కో రకంగా అందంగా పూలతో పేర్చి ఆటపాటలతో అలరిస్తారు. శనివారం జి వి మాల్ బట్టల దుకాణంలో పనిచేసే ఆడపడుచులు పండుగ సందర్భంగా అలసటగా ఉన్నప్పటికీ బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో అలరించారు.అంతే కాకుండా మహిళలంతా ఒకే డ్రెస్ కోడ్ తో బతుకమ్మ పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.వస్త్ర వ్యాపారంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో శాఖల్లో బిజీ గా ఉన్నప్పటికి మణుగూరు మాల్ ల్ పనిచేసే ఆడపడుచులతో జి వి మాల్ యజమానులు కూడా బతుకమ్మ సంబరాలు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.

# ఐటీడీఏ పీవో ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి




భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-
అడవి బిడ్డల ఆచారాలు అపురూప జీవన విధానాలు సజీవ సంస్కృతికి భావితరాలకు విలువైన సమాచార వేదిక భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను అద్భుతంగా తీర్చిదిద్ది పర్యాటకులను విశేషంగా ఆకర్షించినందుకు మ్యూజియంను ప్రాచుర్యంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నందుకు 2025 సంవత్సరానికి టూరిజం ఎక్సెలెన్స్ అవార్డును సీఎం చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా శిల్పారామం లో జరిగిన ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి పాల్గొని సజీవ సంస్కృతికి నిలయంగా రూపుదిద్దుకున్న ట్రైబల్ మ్యూజియం గిరిజనుల ఆనాటి ఆచార సంప్రదాయాలు జీవన విధానం, పండుగలు ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా మ్యూజియం రూపంలో పర్యాటకులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఖండాంతరాలకు గిరిజన సంస్కృతిని తెలుసుకునే విధంగా అందుబాటులోకి తెచ్చినందుకు, పాత తరం ఆదివాసి గిరిజనుల వంటకాలు పర్యాటకులు ఆస్వాదించేలా అందుబాటులో తెచ్చినందుకు పి ఓ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజును ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పర్యాటకశాఖ సిబ్బంది, సిని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ఖమ్మం (సూర్య బ్యూరో): తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎం ఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ.25.33 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... "కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, అరవింద్ రెడ్డి, ఉన్నం రాజశేఖర్, మండల పార్టీ ఇన్‌ఛార్జ్ గుర్రాల శ్రీనివాసరెడ్డి, జడల నగేష్ గౌడ్, పోట్ల కిరణ్, అంబేద్కర్, తాటికొండ కిరణ్, దుదిమెట్ల వెంకట్ పాల్గొన్నారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్)-
కొత్తగూడెం పట్టణం గొల్లగూడెం ప్రాంతంలోని రాజీవ్ గృహకల్పలో విషాదకర సంఘటన జరిగింది. కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం ప్రకారం షేక్ ఇబ్రహీం (43) మద్యానికి బానిసగా మారాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా దూరవాట్లు మానుకోవాలని భార్య రేహానా పలుమార్లు చెప్పింది. అయినా ఇబ్రహీం మారకపోవడంతో సుమారు 15 రోజుల క్రితం పుట్టింటికి వెళ్ళింది. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇబ్రహీం ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇబ్రహీం కార్ డ్రైవర్ గా పని చేస్తూ ప్రస్తుతం కోళ్ల ఫారం లో దినసరి కూలీగా వెళుతున్నట్లు తెలిసింది. మృతుడికి భార్య ఇంటర్ చదివే కూతురు, 10వ తరగతి చదివే కుమారుడు ఉన్నట్లుగా సమాచారం. భార్య రేహానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులకు దర్శనమిస్తున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 27 :
మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు శ్రీదేవి నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు అనంతరం అర్చకుల నడుమ వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా భక్తులతో కితకితలు ఆడుతూ ఆటపాటలతో శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్న దృశ్యం మాలికలు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అశేష మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నెరవేర్చిన భూక్య సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
కూసుమంచి మండలం పాలేరు గ్రామ నివాసి అయిన నేను పుసులూరు శివ కోట చారి వృత్తి టైలర్ జీవనం సాగిస్తున్నాను.ఈ మధ్యలో కంటి ఆపరేషన్ చేయించుకున్నాను. ఆ టైంలో భూక్య సురేష్ నాయక్ ని కలిసి నా ఆర్థిక పరిస్థితి గురించి చెప్పాను నేను పాలేరు గ్రామం వచ్చి తప్పకుండా కలుస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం శనివారం పాలేరు గ్రామం నా టైలర్ షాప్ దగ్గరికి వచ్చి నన్ను పరామర్శించి, నా ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారు నాకు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. వారిని వారి కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడాలని ఆ ముక్కోటి దేవతలను మనస్ఫూర్తిగా కోరుకుంటూనారు.

సూర్య

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

# బాల్యవివాహాలు లేని దేశం దిశగా భారతదేశం

**-రికార్డ్ స్థాయిలో 69 శాతం కేసుల తగ్గుదల**

**-ఏ ఐ డి డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**






భారతదేశంలో బాల్యవివాహాలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయని ఆడపిల్లల వివాహాలు 69 శాతం బాలుర వివాహాలు 72 శాతం తగ్గాయని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఏఐడీ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ విడుదల చేసిన టిప్పింగ్ పాయింట్ టు జీరో ఎవిడెన్స్ టు వర్డ్స్ ఫ్రీ భారత్ అను నివేదిక బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బలమైన నిరోధకాలుగా ఎఫ్ఐఆర్లు న్యాయపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా సాధ్యమైంది అని తెలుపుతుందన్నారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామి అయిన యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా పరిపాలన గ్రామ పెద్దలు, పిల్లల రక్షణ కోసం కమ్యూనిటీ కార్యకర్తల సంబంధంతో పనిచేస్తుందని గత మూడు సంవత్సరాలలో ఎన్నో బాల్యవివాహాలను ప్రాథమిక దశలోనే గుర్తించి నిలుపుదల చేసింది అని తెలిపారు బాలివివాహాలను అంతం చేయడానికి తమ సంస్థ ఖమ్మం సూర్యాపేట మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ముందు వరుసలో ఉండి అధికారులు వివిధ సంఘాలతో చేయి చేయి కలిపి పని చేస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నామని డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు అన్నారు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పిల్లలు చదువుకోవడానికి వారు వయోజనులై ఎదగడానికి అపార అవకాశాలను పొందే భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని తెలిపారు 2030 నాటికి పిల్లలపై జరిగే ఈ నేరాన్ని అంతం చేయడంలో విద్య అవగాహన , చట్టపరమైన చర్యలు అనే సాధనాలు కీలకమైనవని ఆయన పేర్కొన్నారు.గతవారం దేశవ్యాప్తంగా చేపట్టిన మతాధికారుల బాల్య వివాహ నిరోధక ప్రతిజ్ఞ సంచలనం సృష్టించిందని, బాల్ వివాహముక్తుభారత్ ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ నినాదంగా తీసుకున్నారని 2024లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హెూల్ కంట్రీ హెూల్ సొసైటీ ఫర్ బాల్ వివాహ ముక్త్ భారత్ సత్ఫలితాలను అందిస్తుందని తెలిపారు విద్యాపరంగా దేశంలో చేయబడిన సర్వేలో 31 శాతం గ్రామాల్లో 6 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాలికలు పాఠశాలకు హాజరవుతున్నారని, బాలికల విద్యలు పేదరికం 88 శాతం మౌలిక సదుపాయాల కొరత 47 శాతం భద్రత 42 శాతం రవాణా లేకపోవడం 24 శాతం అడ్డంకులుగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలకు దారి తీసిన కారణాలలో 91 శాతం పేదరికం మైనర్ బాలికకు భద్రత కల్పించడంలో విఫలమవుతామని అభద్రతాభావం తల్లిదండ్రుల్లో ఉన్నట్టు గుర్తించారు. బాల్య వివాహం అనే సాంఘిక దురాచారాన్ని అంతం చేయడానికి భారతదేశం అనుసరిస్తున్నటువంటి విధానాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ న్ రవికాంత్ ఇలా అన్నారు వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ ప్రజలలో చట్టభయాన్ని తొలగించడానికి రక్షణ మరియు ప్రాసిక్యూషన్ నమూనా దేశవ్యాప్త ఫలితాలను పొందుతుందని పై నివేదిక తెలుపుతుందని ప్రభుత్వాలు పరిపాలనలు పోలీసులు సామాజిక కార్యకర్తలు, గ్రామ పెద్దల సమన్వయంతో ఈ ప్రయత్నం కొనసాగిస్తే భారతదేశము 2030 నాటికి బాల్య వివాహ రైతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ఒక జాతీయోద్యములా మారిందని ప్రతి ఒక్కరు కూడా బాలల మెరుగైన భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల ఆధారంగా వారికి సరైన అవకాశాలను కల్పిస్తూ పరిపక్వతతో నైపుణ్యత కూలినటువంటి యువ భారతీయులను తయారు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్స్ కే శ్రీనివాస్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ డివిజన్ కొత్తగూడెం లో సామూహిక కుంకుమ పూజలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం కార్పొరేషన్ పరిధి 14వ డివిజన్ కొత్తగూడెం లోని సిపిఐ శాఖ కార్యాలయం ఎదుట సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ,కుంకుమ పూజ దాతలు బడిగె ఉపేందర్, దంతాల నారాయణ, అమరారపు ఉపేందర్ లని తెలిపారు. దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కుంకుమ పూజ దాతలు అన్ని సౌకర్యాలతో సామూహిక కుంకుమ పూజలునిర్వహించగా పూజారి మహిళలతో కుంకుమ పూజ క్రతువును అత్యంత వైభవంగా కన్నుల పండుగగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ ప్రాంత మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని పసుపు కుంకుమలతో ధూప దీప నైవేద్యాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. అనంతరం కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమం లో డివిజన్ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాకనబోయిన. నాగేశ్వరావు. చింతకాయల లక్ష్మినారాయణ. షేక్. లాల్ టెంట్, పర్వత సైదులు, పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన రాములు, పర్వత నాగయ్య, భూమా రామూర్తి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, లక్క రేణుక. అమరార పు, వెంకటమ్మ, రామానుజం లాలమ్మ, మకనబోయిన పార్వతి, అమరారపు సుశీల, చింతకాయల పద్మ, రావుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ లు ఉన్నా... ఆంధ్ర నుంచి దర్జాగా అక్రమ ఇసుక తోలకాలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ఆంధ్రా నుంచి తెలంగాణాకు అక్రమ మార్గంలో వస్తున్న ఇసుక తోలకాలకు అడ్డుకట్ట వేసేందుకు ఖమ్మం పోలీసు కమీషనర్ ఆంధ్రా సరిహద్దు గ్రామాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఇందులో బాగంగా మండలంలోని మోటమర్రి, గోవిందాపురం(ఎ), బోనకల్.. చొప్పకట్లపాలెం గ్రామాలల్లో సరిహద్దు చెక్ పోస్టులను నాలుగు రోజుల క్రితం ఏర్పాటు చేశారు. ఐనా పట్టించుకోని అక్రమార్కులు రాత్రింబవళ్లు చెక్ పోస్ట్ లు ఉన్నా అక్రమ తోలకాలు యదేచ్చగా కొనసాగిస్తున్నారని వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రాలోని పొలంపల్లి ఇసుక రేవు నుంచి పెంట్యాలవారిగూడెం మీదుగా శనివారం మండల పరిదిలోని చొప్పకట్లపాలెం గ్రామంలోకి వచ్చిన ఇసుక లోడింగ్ ట్రాక్టర్ అన్లోడ్ చేసి వస్తున్న ప్పుడు ఎస్ఐ పొదిల. వెంకన్న పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆంధ్రాలోని లింగాల, పొలంపల్లి, పెనుగంచిప్రోలు ఇసుక రేవుల నుంచి గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక తోలకాలకు అడ్డు అదువు లేకుండా పోతుందని, చెక్ పోస్ట్ లు ఉన్నా అక్రమ తోలకాలు ఆగడం లేదని, ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పి బాహాటంగానే తోలుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 47, 48 డివిజన్లో శ్రీ మాతా ఉత్సవ కమిటీ శ్రీ శివ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన

# అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ కార్పొరేట్ తోట రామారావు!

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 47,48 డివిజన్లో శ్రీ మాతా ఉత్సవ కమిటీ, శ్రీ శివ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్ర ˇమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదలు అందించి అమ్మవారి దీవెనలతో మన కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటూ దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ మహిళా భక్తులకు కుంకుమ పూజ చిన్న పిల్లలకు సరస్వతి పూజ, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భయ్యా నరేష్, సారిక ఉమారాణి, మారేపల్లి శ్రావణి, మేచిన కృష్ణకుమారి, ఉప్పరి అనిత, కోలా స్రవంతి, బాపనపల్లి ఉదయ్, కనిశెట్టి శ్రీనివాసరావు, మారేపల్లి రాజు, వల బజ్జి రాజు మరియు బి ఆర్ఎస్ నాయకులు తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, పాల్గొన్నారు.



# గ్రామాల్లో వార్డుల రిజర్వేషన్ ఖరారు

## -ఎంపీడీఓ.యం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



గ్రామ పంచాయతీల వార్డుల రిజర్వేషన్ ను ఎంపీడీఓ.యం.యర్రయ్య విడుదల చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో అఖిల పక్షం ఆధ్వర్యంలో 32 గ్రామపంచాయతీల కు సంబంధించిన వార్డుల రిజర్వేషన్ ను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. మొత్తం 300 వార్డులలో ఎస్సీలకు-64,ఎస్టీలకు 36, బీసీలకు 98,జనరల్ 102 వార్డులను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ,అఖిల పక్షం నాయకులు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు.వున్నం బ్రహ్మయ్య.కె.వీ.రెడ్డి. మారిశెట్టి వెంకటేశ్వరరావు, సుధాకర్,ఆరెకట్ల కొండలరావు,సత్తార్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పట్టణాలను విస్మరిస్తున్న ప్రభుత్వం

### -బి పట్టణాలను విస్మరించడం అంటే పేదలను పట్టించుకోకపోవడమే

### బిసిపిఐ (ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ప్రస్తుత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలను నిర్మించడం వల్ల పేద ప్రజలకు ఏమి ఉపయోగమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఖమ్మం నగర పరిది లోని త్రీ టౌన్ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని,త్రీ టౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ (ఎం) ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బోస్ సెంటర్ నుండి కాల్వ ఒడ్డు సెంటర్ వరకు నిర్వహించిన పాదయాత్ర ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయన 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి అధ్యక్షతన జరిగిన సభలో పోతునేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తూ మేము తెలంగాణ రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేస్తామని భారతదేశంలో ఉన్న రాష్ట్రాలతో మా పోటీ కాదు ప్రపంచంలో ఉన్న ముఖ్యమైన నగరాలతో మేము పోటీ పడతామని చెప్పి పాత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలు నిర్మిస్తామని ఎంతో గొప్పలు చెప్తున్నారని ఆరోపించారు. ఒకపక్క పాత నగరాలు ప్రజా సమస్యల నిలయంగా మారుతున్నాయని పాత నగరాలు పట్టించుకోకుండా ఫ్యూచర్ సిటీ నిర్మించడం వల్ల ఉపయోగం ఏమిటని ఆయన ఈప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పేద ప్రజలు ఎక్కువగా నివసించేది పాత నగరాలలో నని ,పాత నగరాలను విస్మరించడం అంటే పేద ప్రజలను అభివృద్ధి నుంచి దూరం చేయడమేనని అన్నారు.వారి సమస్యలను గాలికి వదిలేయడమే అని ప్రభుత్వాన్ని విమర్శించారు .తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన జిల్లాల్లో ఖమ్మం జిల్లా ఒకటి అని,అలాంటి ఖమ్మం జిల్లా నడిబొట్టున ఉండి వ్యాపార,రాజకీయా ల నిర్వహణకి ముఖ్యమైన కేంద్రంగా ఉన్న త్రీ టౌన్ ప్రాంతం సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతుందని దుయ్యబ్టారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందటంఅంటే ఖమ్మం నగర కేంద్రం అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. ఎంతోమంది రాజకీయ నాయకులు ఖమ్మం నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రులైన ఖమ్మం త్రీ టౌన్ ని పూర్తి స్థాయిలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు.ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం అంటే పేద ప్రజలు నివసించే ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో పేదలు ఉంటారు కాబట్టి మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదని భ్రమల్లో నేటి పాలకులు ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్రీ టౌన్ ప్రాంతం అభివృద్ధి కి నిధులు కేటాయించి నగర అభివృద్ధి కి పాటు పడాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ పార్టీ ఆద్వర్యంలో దశాల వారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం త్రీ టౌన్ లో ఇప్పటివరకు మినీ స్టేడియం, ప్రభుత్వ హాస్పిటల్ లేవని విమర్శించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో త్రీ టౌన్ ప్రాంతం ఉన్నదని ఇలాంటి త్రీ టౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల పలు ప్రాంతాల్లో ని రోడ్లు కంకర తేలి భయంకరం గా తయారయ్యాయి అన్నారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ కంపు కొడుతోందని ఆరోపించారు.రోడ్లు , డ్రైన్లు అభివృద్ధి కావాలి అంటే త్రీ టౌన్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం ) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ నందిపాటి మనోహర్ ,మెరుగు సత్యనారాయణ, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు ,డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, పత్తిపాక నాగ సులోచన, బండారు యకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, యర్రా రంజిత్ ఎస్కె ఇమామ్ ,శీలం వీరబాబు , ఎస్ కే సైదులు ,యర్రా మల్లికార్జున్, త్రీ టౌన్ కమిటీ సభ్యులు పోతురాజు జార్జి, ఎస్ కే బాబు గబ్బేటి పుల్లయ్య ,ఎర్ర నగేష్ సారంగి పాపారావు ,రంగు, హనుమంతచారి ,ఎస్కే.ఖాసీం, ఎస్కె .అమీనా, మీనాల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు..

# అవినీతి రహిత సమాజమే ఆర్టీఐ లక్ష్యం

### - సమాచార హక్కు చట్టం ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం మంత్రి... అధికారులను కలుస్తా

### -రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అవినీతి రహిత సమాజమే సమాచార హక్కు చట్టం లక్ష్యమని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక బౌద్ధక్షేత్రం ను సందర్శించారు.చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం నిర్వహణ,కనీసం చరిత్ర తెలిపే బోర్డులు కూడ తుప్పు పట్టి ఉండటం, జంగిల్ క్లియరెన్స్ లేకపోవటం,విరిగిన బొమ్మలు,అడవిని తలపించే విధంగా ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక సిద్దార్ద యోగా ఆశ్రమం ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ...సమాచార హక్కు చట్టం ప్రజల వజ్రాయుధం అన్నారు. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ పైసా ప్రజలకు తెలియాలని అన్నారు.పాలన పారదర్శకత...నిధులు వినియోగం...నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 17వేల వరకు కేసులు పెండింగ్లో ఉండగా వాటిలో 13 జిల్లాల్లో పర్యటించి దాదాపు 7వేలకు పైగా కేసులు పరిష్కారం చేసినట్లు తెలిపారు. పది జిల్లాల్లో ఒక్క కేసు లేకుండా చేసినట్లు తెలిపారు. ఊహ జనతా ప్రశ్నలు అడగకుండా రికార్డుల ప్రకారం యాక్ట్ లో వివరాలు తెలుసుకోవాలని అన్నారు. ప్రతి రికార్డు తనిఖీ చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు.వచ్చేనెల 3 నుంచి సమాచార హక్కు చట్టం వారోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చరిత్ర కలిగిన బౌద్ధ క్షేత్రం అభివృద్ధి ఇంకా జరగవలసిందన్నారు. పర్యాటకులు రావాలంటే టూరిస్ట్ స్పాట్ ప్యాకేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బౌద్ధ క్షేత్రం అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటకశాఖ అధికారులు కలిసి విషయమును వివరిస్తానని అన్నారు. క్షేత్రం ఆవరణ అంతా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా మొక్కలు విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆయన వెంట నేలకొండపల్లి తాసిల్దార్ వి వెంకటేశ్వర్లు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం తెలంగాణ భవన్ లో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**ఖమ్మం సూర్య ప్రతినిధి**

తెలంగాణ భవన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మంతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాస్వామ్య విలువలకు అంకితభావంతో సేవలందించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతిని పురస్కరించుకొని ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడినాయి. సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తు చేస్తూ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడారు, “బాపూజీ గారు పదవిని త్యాగం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన తొలి నాయకుడు. ఆయన జీవితం ప్రజాస్వామ్యానికి, నైతికతకు, ప్రజల హక్కుల సాధనకు నిలువెత్తు ఉదాహరణ అని అన్నారు”.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, షేక్ నాగుల్ మీరా, ఈధుల రాజేష్, బెల్లంకొండ గోపి, నాయకులు మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు, యలమద్ది రవి, షేక్ చాంద్ పాషా, పోలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, వీరేందర్ గౌడ్, ఆరెంపుల వీరభద్రం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆయుధ పూజ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



నవరాత్రుల శుభసందర్భంగా దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధ పూజను ఆచార సంప్రదాయాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయడం విశేషం.కళాశాల ప్రిన్సిపాల్ మరియు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ %-% “ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆయుధ పూజను నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఉద్యోగులకు నూతన వస్త్రాలు అందజేయడం మా కుటుంబ స్ఫూర్తిని, బంధాన్ని మరింత బలపరుస్తుంది” అని అన్నారు.కార్యక్రమంలో కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య పాల్గొని సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవికుమార్, పుల్లయ్య, వెంకట్రావు, ప్రసన్న లక్ష్మీ, ప్రవీణ్, సాదిక్, రహమతి, శ్రావణి తదితరులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.పూజ అనంతరం విద్యార్థులు, సిబ్బందితో కలిసి పండుగ వాతావరణంలో కళాశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది.



# బౌద్ధక్షేత్రం చరిత్ర ప్రపంచంకు తెలిసేలా అభివృద్ధి

-బౌద్ధక్షేత్రం చరిత్ర ప్రపంచం కు తెలిసేలా అభివృద్ధి

-రూ.5 కోట్ల తో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కి కార్యచరణ

-రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

బౌద్ధక్షేత్రం చరిత్ర ను ప్రపంచం కు తెలిసేలా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు పేర్కొన్నారు.స్థానిక బౌద్ధక్షేత్రం ను శనివారం సందర్శించారు.క్షేత్రం ఆవరణ అంతా కలియ తిరిగారు.చరిత్ర ను తెలిపే బోర్డులు తుప్పు పట్టటంతో వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అడవి ని తలపించే విధంగా ఉన్న పిచ్చి చెట్లు,మొక్కలను తొలిగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో అభివృద్ధి పరిచేందుకు రూ.5 కోట్లతో కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు.చరిత్ర కలిగిన ఫణిగిరి,నేలకొండపల్లి, రాజులబండ,దూళికట్ట, కొటిలింగం ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు.చిట్టడ విని తలపించే విధంగా ఉన్న బౌద్ధ స్తూపం పరిసరాలను శుభ్రపరచాలని ఆయన చెప్పారు.బౌద్ధ స్తూపం పరిరక్షణ చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధిపరిచి భావితరాలకు వారసత్వ సంపదగా గుర్తిండి పోయే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రైవేటు భాగస్వామ్యంతో పర్యాటక ప్రదేశాల వద్ద గైడ్లను నియమించినట్లు తెలిపారు.పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం ఆర్కియాలజీ టూరిజం శాఖల సమన్వయంతో ప్రాజెక్టు రిపోర్టు



రూపొందించినట్లు తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం వద్ద మినీ మ్యూజియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.బౌద్ధ క్షేత్రం సంరక్షణ కోసం పనులు చేపట్టడానికి జిల్లా కలెక్టర్ పురావస్తు శాఖకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నర్సింగ్ నాగరాజు, ఏడి బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి,నేలకొండపల్లి తాసిల్దార్ వి వెంకటేశ్వర్లు, ఆర్ఐ అల్లం రవికుమార్, జీపిఓ జాన్ మియా తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి...

### -సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు ప్రతాపనేని

ఖమ్మం రూరల్ సూర్య

మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని కామంచికల్ గ్రామంలో భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను సీపీఎం,డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రతాపనేని మాట్లాడుతూ....23 సంవత్సరాలకే తన ప్రాణాలను దేశం కోసం అర్పించిన వీరుడు భగత్ సింగ్ అన్నారు.భగత్ సింగ్ ఆశయాలను పుణికి పుచ్చుకొని కుల,మత,ప్రాంతం లేని రాజకీయాల కోసం నేటి యువత కృషి చేయాలని కోరారు.మతోన్మాదులను తరిమికొట్టినప్పుడే భగత్ సింగ్ కు అందించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావు,చెరుకూరి రామకృష్ణ,వెంకట నరసయ్య,నువ్వుల కృష్ణయ్య,డివైఎఫ్ఐ నాయకులు వెంకన్న,గణేష్,ఫకీర్,ప్రసాద్,వెంకటకృష్ణ,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ చిత్రపటం వద్ద జోహార్ నడిపిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

### -యువత చైతన్యంతోనే దేశాభివృద్ధి,, -కారేపల్లిలో భగత్ సింగ్ జయంతి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 26)యువత చైతన్యంతోనే దేశాభివృద్ధి సాధించగలుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్ అన్నారు. శనివారం కారేపల్లిలోని భాగం రామ నర్సయ్య భవన్ లో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు.భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆదెర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యావంతులైన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక జీవితంపై విరక్తితో మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని, అరాచక శక్తులు యువతను పావులుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద విషయ సంస్కృతితో సమాజానికి, కుటుంబాలకు సేవ చేయవలసిన యువత పరిస్థితి దిగజారి పోయిందన్నారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రభుత్వాలు యువ శక్తి ని దేశ అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేశారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ తో డీవైఎఫ్ఐ యువతను చైతన్యపరిచి పోరాటాలకు సంసిద్ధం చేస్తుందన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో మిట్టగనుపుల సాంబ, దబ్బడం పవన్,గజ్జల సంపత్,అదేర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు

### -భయ భక్తులతో పూజా కార్యక్రమంలో భక్తులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలో వివిధ గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు.ప్రతి మండపంలో దుర్గదేవి కి నగదుతో భక్తులు అలంకరించారు.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భైరవునిపల్లి సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి భద్రాజి వెంకటేశ్వరరావు దంపతులు భయ భక్తులతో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు.ఉత్సవ కమిటీ సభ్యులు గోళ్ల శ్రీనువాసరావు, కనకబండి సీతారాములు,కాదరువెంకటేశ్వరరావు, పోలంపల్లి వేంకటాదిచ్చయ్య, కనకబండి రమేష్,బాలిన కృష్ణంరాజు,అలేటి మహేష్ గందు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మా... బతుకు ఇవ్వమ్మా....

### - వేడుకల్లో తలసేమియా చిన్నారులు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):





బతుకమ్మ మీద కురిసే పూల వెన్నెల.. పూలంటే ఓ ఆశ. పూల పండుగ బతుకమ్మ అంటే.. బతుకుకు భరోసానిస్తు ఒదనే విశ్వాసం. ఆ నమ్మకంతోనేనేమో ఆ చిన్నారులు ఆడి పాడారు. తలసేమి యాతో బాధపడుతున్న తమకు 'బతుకు ఇవ్వమ్మా.. బతుకమ్మా..' అంటూ వేడుకు న్నారు. సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులతో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. భారీ బతుకమ్మను తయారు చేసి... పిల్లలు ఉత్సాహంగా ఈ ఉత్సవ ంలో పాల్గొన్నారు. తమకు అవస రమైన రక్తాన్ని నెలనెలా దానం చేస్తూ కాపాడుతున్న దాతలను చల్లగా చూడాలని, తమ ఆయుష్షు పెంచాలని బతుకమ్మను వేడుకు న్నారు. ఈ వేడుకల్లో డాక్టర్ డి. నారాయణమూర్తి, డాక్టర్ డి .వెంకట్, జాన్సన్‌కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ మమత, అనురాధ, సంస్థ ఫౌండర్ అనిత, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రొద్దుటూరి చంద్రలీల, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి పావని, పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, నెల్లూరి ఉపేందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారమందిస్తాం..

**-ఆధునికీకరణకు ప్రోత్సాహకమివ్వాలని గతంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి పార్లమెంటులో చేసిన విజ్ఞప్తికి స్పందన**

**-పర్యావరణ అనుమతులిస్తామని ఎంపీ రామసహాయం కు తాజాగా పంపిన లేఖలో పేర్కొన్న కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్) మరో రెండు యూనిట్ల విస్తరణకు, ఆధునికీకరణకు ప్రోత్సాహకం అందించాల్సిందిగా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఆగస్టు 20వ తేదీన 377వ నిబంధన కింద లేవనెత్తిన అంశానికి కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ ఈ అంశంపై సానుకూలత వ్యక్తం చేస్తూ..ఎంపీ రఘురాం రెడ్డికి లేఖ పంపారు.ఆ వివరాలు ఇలా.. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కేటీపీఎస్ -7వ దశ నిర్మాణానికి 2015లో అనుమతులు మంజూరు చేయగా.. ప్రస్తుతం 1800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని, నాలుగు యూనిట్లు పనిచేస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. అయితే.. దశల వారీగా పాత ప్లాంట్లు..ఏ, బీ, సీ స్టేషన్ల కూల్చివేత జెన్కో బోర్డ్ ఆమోదం తర్వాత 2025 నాటికి పూర్తయ్యాయని పేర్కొన్నారు. రెండు 800 మెగావాట్ల యూనిట్ల స్థాపనకు టీజీ జెన్కో నివేదిక సిద్ధం చేయాల్సి ఉంది..పాత కేటీపీఎస్ స్టేషన్ వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో రెండు 800 మెగావాట్ల యూనిట్ల స్థాపనకు నివేదిక సిద్ధం చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టీజీజెన్కోకు సూచించారని, నివేదిక రావాల్సి ఉందని పేర్కొన్నారు. టీజీ జెన్కో నిధులు సమకూరుస్తుందని, కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులను సులభతరం చేస్తుందని,

అలాగే బొగ్గు కేటాయింపులకు కేంద్రం అవసరమైన మద్దతు ఇస్తుందని కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి తెలిపారు.

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం







**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక శాఖచే ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పర్యాటక శాఖచే చేపట్టిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకల్లో జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు ఇలా.....

**- రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్లు**

**- గ్రామ పంచాయతీ ఎన్నికల సంబంధించి మహిళలకు 50 శాతం సీట్లు రిజర్వ్ చేసేందుకు లాటరీ పద్ధతిని అనుసరించారు**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలం పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సంబంధించి మహిళలకు 50 శాతం సీట్లు రిజర్వ్ చేసేందుకు లాటరీ పద్ధతిని అనుసరించారు. మండల పరిధిలో మొత్తం 40 గ్రామ పంచాయతీలకు గాను 348 వార్డులు. అందులో ఎస్సీలకు 64 వార్డులు. ఎస్టీలకు 64 వార్డులు. బీసీలకు 99 వార్డులను జనాభా ప్రతిపాదిక ఆధారంగా కేటాయించినట్లు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ . ఎస్సీ ఎస్టీ జనాభా నిష్పత్తి ఆధారంగా ఆయా స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. మహిళా రిజర్వేషన్ సంబంధించి ఎస్టి, ఎస్సీ,బీసీ,మహిళా రిజర్వుడ్ సపరేట్ కేటగిరీలో రిజర్వేషన్ను కన్ఫర్మ్ చేశారు ప్రతి క్యాటగిరి లోను ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళా కేటగిరీలకు సంబంధించి రిజర్వేషన్లకు వీలైనంత మేర రొటేషన్ పద్ధతిలో చేశారు ప్రతి గ్రామంలో రిజర్వేషన్లు వార్డుల వారీగా ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా కు అనుగుణంగా వార్డు రిజర్వేషన్ చేశారు ఈ రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ రిజర్వుడ్ చేసిన సీట్లు అన్ని కేటగిరీలో 50% మహిళలకు కేటాయించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మండల పరిషత్ సిబ్బంది మండలంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం 48వ డివిజన్ ఎఫ్ సి ఐ గోడౌన్ రోడ్డు నందు శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి గుడి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లే సాయి కిరణ్ సహకారంతో 250 మంది మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి వచ్చిన భక్తులకు , మాలలు ధరించిన భవాని స్వాములకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ భోజడ్ల సత్యనారాయణ , ప్రసన్న కృష్ణ , ఎస్ కే రజ్జి , శ్రీనివాస్ నాయక్ , ఎస్ కే జహీర్ , వార శివ , శాసనాల తరుణ్ , సారంగపాణి , హరీష్ , జోగుపతి , ఉపేందర్ , మన్నే ఉపేందర్ , లింగస్వామి తదితరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .



# విజయనగర్ కాలనీ లో ఏడో రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ఏడో రోజు వేపకాయల బతుకమ్మలను అత్యంత వైభవంగా నిర్వహించారు . మహిళలు సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి నూనెలో కాల్చి గౌరమ్మకు నైవేద్యంగా పెట్టి బతుకమ్మలను రకరకాల పువ్వులతో ఏడు వరుసల్లో పేర్చుకొని వచ్చి మహిళలందరూ ఒకే రకమైన చీరలు ధరించి ఆటపాటలతో కోలాటాల నృత్యాలు చేయడం చూపరులను ఆకట్టుకున్నాయి . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు .



# ఏటీసీ ద్వారా యువతకు భవిష్యత్తు

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)–** ఆధునిక శిక్షణా కేంద్రాల (ఏటిసి) ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 65 ఏటీసీలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐలో ఏర్పాటుచేసిన ఏటీసీ కేంద్ర%శీ% ను పినపాక శాసనసభ్యులు ప్రారంభించి ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా యువత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఉద్దేశంతోనే ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏటిసిల ద్వారా యువత మరింత ఆధునిక సాంకేతికతను నేర్చుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు.గతంలోనూ పారిశ్రామిక విద్య అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటిఐలను ఏర్పాటు చేసిందన్నారు. అదేవిధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా యువతలో ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడం కోసం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను తమ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగంగా యువతలో విద్యా ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఏటీసీ చదువుతున్న విద్యార్థులకు ప్రతినెల రెండువేల రూపాయలు స్కాలర్షిప్ అందించాలనే ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయం అన్నారు. దీనివలన గ్రామీణ నిరుపేద యువతకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను గ్రామీణ ఆదివాసి గిరిజన యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం ఐటిఐలో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందించారు. ఏటీసీలోని వివిధ రకాల యంత్రాలను పరిశీలించి వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకొని మీ కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి,డిప్యూటీ తహశీల్దార్ రామారావు, లేబర్ ఆఫీసర్ రాజు, టీజీఐసీ ఏఈ శివకుమార్, ఐటిఐ ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఏ నర్సయ్య, వేణుగోపాల్ నాయుడు ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్‌ని కలిసిన కాంపెల్లి కనకేష్ పటేల్



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్)– రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు లతో కలిసి పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ హైదరాబాద్ బిఆర్ఎస్ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు ని శనివారం కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ కాంపెల్లి కనకేష్ పటేల్ తో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని రైతులు అరిగోశ పడుతున్నారని మీ ప్రాంతంలో రైతులకు సరిపడా యూరియా అందుతుందా అని, రైతులకు యూరియా సరిపడా అందకపోతే వారి తరపున యూరియా కేంద్రాల వద్ద అధికారులను నిలదీయాలని సూచించారు. రైతులకు అండగా నిలబడాలని, రైతులకి రుణమాఫీ ఎంత మేరకు జరిగిందా అని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వివరించారు. మండలంలో ఎంపీపీని అలాగే జడ్పీటిసి ని గెలిపించుకుని జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ పీఠం కైవసం చేసుకోవడానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు చెప్పినటువంటి 6 గ్యారంటీలు 420 హామీలపై కాంగ్రెస్ పార్టీ వారిని నిలదీస్తూ ప్రజల్లోకి వెళ్లి వారు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే వరకు ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేయాలన్నారు. కాంపెల్లి కనకేష్ పటేల్ తోపాటు కేటీఆర్ ని గోవాడ గుణ చరిత్ కూరెల్లి మురళీమోహన్ తదితరులు కలిశారు.

## గ్రీన్ హీల్స్ టౌన్షిప్ లో దుర్గా పూజలు నిర్వహించిన మంతపురి రాజు గౌడ్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని గ్రీన్ హిల్స్ టౌన్ షిప్ ఏరియాలో భద్రకాళి యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవిశరన్న నవరాత్రి ఉత్సవాలు మండపంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని విధాలుగా మంచి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకి అందరు అమ్మ దయతో ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు సూరి యాదవ్, దరిమెల్లా మురళీ కృష్ణ,కమిటీ సభ్యులు మాలోత్ శ్రీను, భాషబోయిన మురళి, దమరపు వాసు, బోడ లక్పతి, ఉబ్బనా సందీప్, దమరపు భాను, ముత్తునూరు కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యాధికారి సంఘమిత్ర, ఆధ్వర్యంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైద్యశాల సిబ్బంది, ఆశ వర్కర్లతో కలిసి తీరొక్కరంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి సాంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం అమ్మవారికి ఎంతో ప్రీతికరం

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )–అన్నదానం అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనదనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీ, కేటిపిఎస్ రాధా కృష్ణ దేవాలయంలో శనివారం జరిగిన అన్నదానం కార్యక్రమాలలో కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని అన్నారు. అన్నదానం చేసే వారికి అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమాల్లో కందుకూరి రాము, దారా చిరంజీవి, వై. వెంకటేశ్వరరావు, వజ్జల రాము, యాసా రాంచంద్రారెడ్డి, పి .రాంబాబు, మురళీ, యమ్మన వెంకటేశ్వరరావు, రేనాటి మాధవరావు, ఎస్కే. జాని, వేణు, కళ్యాణి, మోహన్, సందు ప్రభాకర్, అజిత్, ధర్మరాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**–ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించిన ఎంపీడీఓ రవి**




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైందని జూలూరుపాడు ఎంపీడీఓ తాళ్లూరి రవి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రొసీడింగ్ అధికారులకు ఎంపీడీఓ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతొ సమావేశమైయ్యారు. నాయకుల సమక్షంలో మహిళా రిజర్వేషన్‌లను ఖరారు చేసారు. ఈ కార్యక్రమంలొ మండల ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు మాలోత్ మంగీలాల్ నాయక్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, రోకటి నరసింహారావు, భూక్యా రమేష్, యాసా రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**– ఉత్సాహంగా ఆడిన ఎమ్మెల్యే**



ఇల్లందు, ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఇల్లందు శాసనసభ్యులు కనకయ్య మహిళలతో బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా ఆడారు. ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుష్ షావలి, డీఈ మురళి, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈ పాష, ఏఎంసి చైర్మన్ బానోత్ రాంబాబు, ఎస్ఐ హసీనా, ఏఎస్ఐ కొప్పుల లింగయ్య, హరిహర క్షేత్రం పాలకవర్గ చైర్మన్ గందే సదానందం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కార్యదర్శి జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోరం ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

-స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్
-హర్షం వ్యక్తం చేసిన బీసీ నాయకులు



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)- రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు బీసీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీసీల న్యాయమైన కోరికలను తీర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకునులుగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని బీసీ నాయకులు అన్నారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మందులు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బి రాంబాబు, బిసి నాయకులు, హరి హర క్షేత్రం పాలకవర్గ అధ్యక్షులు గందె సదానందం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి ఇబ్రహీం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డదానియల్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ నాయకులు సుదర్శన్ కోరి, కార్యదర్శి జాఫర్, పార్టీ నాయకులు, బీసీ నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాలి పెల్లి స్వరూప, మహిళ కాంగ్రెస్ నాయకులు బత్తుల చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు వారీగా రిజర్వేషన్లు వివరాలను వెల్లడించిన ఎంపీడీవో



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- గ్రామపంచాయతీ లలో వార్డు వారీగా రిజర్వేషన్లు వివరాలను ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి పార్టీ ప్రతినిధులకు శనివారం వివరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వార్డు వారీగా రిజర్వేషన్లు ఏ విధంగా ఖరారు చేసింది అవగాహన కల్పించారు. మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించినట్టుగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్‌డిసి శారద, వివిధ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మద్యానికి బానిసైన ఒక వ్యక్తి మద్యం సేవించడానికి భార్య డబ్బులు ఇవ్వలేదని పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామంలో శనివారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక యస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన చిమట ప్రసాద్ (45) ఈనెల 24వ తేదీన మద్యం తాగటానికి తన భార్యను డబ్బులు ఇవ్వమని వేధించగా డబ్బులు లేవని భార్య చెప్పడంతో ఇంట్లో ఉన్న పురుగుమందును సేవించాడని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. ఈ దిశలోనే మృతుడి సోదరుడు చిమట అయ్యప్ప ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# మాలల సంక్షేమానికి నిధులేవి..?

-మాపై వివక్షత వద్దు.. సమాన హక్కులు కల్పించాలి
-మాలల నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి
-సమస్యల పరిష్కారం కొరకు మాలల రణభేరి
-మహాసభను జయప్రదం చేయండి
-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)-** హైదరాబాదులో నవంబర్ 2న జరిగే మాలల రణభేరి మహాసభను జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల సమస్యల పరిష్కారం కొరకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని కోరుతూ నవంబర్ 2న హైదరాబాద్ లో జరిగే మాలల రణభేరి మహాసభను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా మాలలు తరలిరావాలని కోరారు. కొన్ని పార్టీలు మాలలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం దారుణం అన్నారు. ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునః సమీక్షించి జీవో 99ను సవరించి మాలలతో పాటు గ్రూప్ 3లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్పు వెంటనే విడుదల చేయాలని కోరారు. మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి రూ 1000 కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత విడుదల చేసి నిధులను ఖర్చు చేయనీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు పెద్ద ఎత్తున పోరాటం చేస్తూనే మరోవైపు దళిత సంక్షేమం, దళిత దాడులకు వ్యతిరేకంగా దళితుల హక్కులు, చట్టాలతో పాటు భారత రాజ్యాంగ రక్షణ కోసం రాజీలేని పోరాట చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచార్య డాక్టర్ మధ్యల శివకుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పరి నవతన్,చింతల చిరంజీవి, రాష్ట్ర మహిళా నాయకురాలు బడికల పుష్పలత, జిల్లా నాయకురాళ్లు బి.స్వర్ణలత, కే.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

-రూ 21 లక్షల కరెన్సీ నోట్లతో మహాలక్ష్మి అవతారం

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని శివనగర్ వికలాంగుల కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు గానగం నిర్వహిస్తున్నారు. అమ్మవారిని రూ 21 లక్షల కరెన్సీ నోట్లతో మహాలక్ష్మి అవతారంలో ప్రత్యేకంగా కమిటీ సభ్యులు అలంకరించారు.



## బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**మండలపరిధిలోని శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముర్రేడు వంతెన వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, స్థానిక సీఐ రాయల వెంకటేశ్వర్లు పరిశీలించి బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, అన్వర్ పాషా,మూల్పురి ప్రసాద్, వీర చారి, ప్రవీణ్ కోడూరు రమేష్, జగన్, కాశయ్య, నరేష్, తేలిక పుల్లయ్య, పల్లపోతూ సాయి బాబా, లక్ష్మీదేవిపల్లి ఎస్ ఐ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీ, పాల్గొన్నారు.



# కప్పింగ్ థెరపీ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు

**-ప్రముఖుల అభినందనలు**





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ ప్రకృతి వైద్యులు గా పేరుగాంచడమే కాకుండా, ఆక్యుపంచర్సైన్స్, ఆక్యుప్రెషర్ సైన్స్, ఖైరో ప్రాక్టీస్ (మర్మకల ), డ్రగ్లెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న . హెచ్ఆర్. జి. సుగుణారావు కప్పింగ్ థెరపీ (హిజామా) లో డిప్లమా కోర్సు పూర్తి చేసి, మరో సర్టిఫికెట్ ని అందుకున్నాడు. ఈనెల 24, 25, 26 వ తేదీలలో, విజయవాడలోని 'నేచురల్ హీలింగ్ సెంటర్' ఆధ్వర్యంలో నిర్వహించిన కప్పింగ్ తెరిపి డిప్లమా కోర్స్ పూర్తిచేసి, ఆ సంస్థ నిర్వాహకులు, ప్రముఖ ట్రైనర్, డాక్టర్. ఎస్. చెన్నఅప్పారావు చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నట్లు హీలర్ సుగుణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్రమంలో శనివారం కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి అవిశ్రాంత జిఎం శనగ వెంకటేశ్వర్లు, ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, తెలుగు వెలుగు ఛానల్, పూర్ణ మొబైల్ అధినేత పూర్ణ చందర్ రావు, ప్రముఖ సింగర్ వెంకట ముత్యంలతో పాటు, తోటి హీలర్స్ స్వప్న, మంగ, రవికుమార్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుగుణారావు మాట్లాడుతూ చాలా అద్భుతమైన కప్పింగ్ (హిజమా) పద్ధతుల ద్వారా సున్నత్, డ్రై, ఫైర్, అక్యుపంక్చర్, వాటర్, ఐస్, మాగ్నెట్, మోక్సా, హెర్బల్, మసాజ్, ఫేషియల్, ఆయిల్ కప్పింగ్ పద్ధతులలో అనేక రకాల మొండి వ్యాధులను తగ్గించేందుకు వైద్య సేవలను అందిస్తానని తెలిపారు.

# దళిత వర్గాలను రాజ్యాధికారానికి దూరం చేసే కుట్రే ఎస్సి వర్గీకరణ



**-వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు పోరాడుతోంది**
**-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు:జి చెన్నయ్య**
**-నవంబర్ 2న మాలల రణభేరి విజయవంతం చేయాలని పిలుపు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో శనివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాల మహానాడు ప్రదర్శనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ప్రదర్శనను ఉద్దేశించి చెన్నయ్య ప్రసంగించారు. రాజకీయ పార్టీలు దళిత వర్గాల ప్రజలను వర్గీకరణ ద్వారా విభజించి రాజ్యాధికారానికి దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ వర్గీకరణను దళితులు స్థాపించిన పార్టీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని, వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. దళిత సంక్షేమం,దళిత బహుజనులపై జరిగే దాడులకు వ్యతిరేకంగా వారి హక్కులు చట్టాలతో పాటు భారత రాజ్యాంగ రక్షణ కోసం కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. చట్ట విరుద్ధంగా నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునః సమీక్షించి జీవో 99ను సవరించి మాలలతో పాటు గ్రూప్ త్రీ లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని,మాల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూ 1000 కోట్ల నిధులు కేటాయించాలని,పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య డిమాండ్ చేసారు. మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు నవంబర్ 2న చలో హైదరాబాద్ మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్,మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు కాశీమల్ల కిరణ్, యూత్ అధ్యక్షులు కల్లోజి దినేష్, మండల నాయకులు మంద పుల్లయ్య, నర్సయ్య, కల్లోజి వెంకటేశ్వర్లు, బరగడ రమేష్, ఇల్లంగి గోపయ్య, కల్లోజి రామస్వామి, పనితి కృష్ణవేణి, కల్లోజి శ్రీలత, ప్రశాంతి, రజని, సునీత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎనర్జీ మేనేజ్మెంట్ జి.ఎం కు ఘన సన్మానం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి సంస్థ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ కార్పొరేట్లో వర్క్ షాప్స్, ఎనర్జీ మేనేజ్మెంట్ జి.ఎం గా విధులు నిర్వహిస్తూ ఈనెల 30న పదవి విరమణ చేయుచున్నహెఫ్ జీరాల్డ్ సింగరేణి సంస్థ లో అసిస్టెంట్ ఇంజనీర్గా ఉద్యోగాన్ని ప్రారంభించి, వర్క్ షాప్స్, ఎనర్జీ మేనేజ్మెంట్ జి.యంగా కార్పొరేట్లో పదవి విరమణ చేయుచున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్లో డివై.ఎస్.ఈ, ఏ.ఉపేందర్ బాబు అధ్యక్షతన ఏరియా వర్క్ షాప్,డీజీఎం క్రిస్టఫర్ ఆధ్వర్యంలో, వర్క్ షాప్లో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్నో ప్రాజెక్టులను సునాయాసంగా నిర్వర్తించి తోటి అధికారుల మన్ననలు పొంది, అధికారిగా ప్రశంసలు పొంది జి.ఎంగా కార్పొరేట్ హెడ్ ఆఫీస్లో పదవి విరమణ చేయుచున్న వారికి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అభినందనలు తెలియజేశారు. అలాగే వారు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో గడపాలని ఆ దేవుని కోరుకుంటున్నాం అని సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమం లో అధికారులు, ఎజిఎం సూర్యనారాయణ రాజు, వర్క్ షాప్ ఇంజనీర్స్, బి శంకర్, టి అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి,ఎం.డి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, బ్రాంచ్ సెక్రెటరీ మెంగని అశోక్, సూపర్వైజర్స్ యు రమేష్ బాబు, రోషన్, డి భానుచందర్, ఎస్డి.యకుబుద్దీన్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29, 30 వ తేదీలలో సింగరేణి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

**– చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ కుమార్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెంసింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఈనెల 29, 30వ తేదీలలో సింగరేణి సఫాయి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చీఫ్ మెడికల్ అధికారి ఆర్.కిరణ్ రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జల శక్తి మంత్రిత్వ శాఖ, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల, ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు సూచనల మేరకు సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగముగా "సఫాయి సురక్ష శివిర్స్" అనే నినాధం తో సింగరేణి సంస్థలో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు అన్ని ఏరియా ఆసుపత్రులలో వివిధ తేదీలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . అందులో భాగంగా కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా లలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాట్లు తెలిపారు.కావున కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, వైద్య పరీక్షలకు వచ్చే వారు ఆయా తేదీలలో రక్త పరీక్షల కొరకు ఉదయం 8 గంటల లోపు రావాలని తెలిపారు.



# భగత్ సింగ్ కలలు కన్న సమ సమాజాన్ని స్థాపించాలి

**- యువత మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి**
**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**
**-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్)- భగత్ సింగ్ కలలు కన్న సమ సమాజ స్థాపనకు యువత మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాళంగి హరికృష్ణ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరిగిన భగత్ 118వ జయంతి కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు.స్వాతంత్ర్యం పట్ల స్పష్టమైన అవగాహనతో భగత్ సింగ్ పోరాటం చేశాడని అన్నారు. దేశానికి కావాల్సింది రాజకీయ స్వాతంత్ర్యం కాదని ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినప్పుడే ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతుకుతారని మనడే భగత్ సింగ్ స్వాతంత్రం పట్ల తన వైఖరిని ప్రకటించాలని తెలియజేశారు. కానీ నేటి పాలకులు స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ ఈ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ నూటికి 90 శాతం మంది ప్రజలను పేదరికంలోకి నెట్టివేసే విధానాలు అవలంబిస్తున్నారని వారు ఆరోపించారు. యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సంపదను నాశనం చేస్తున్నారని వారు విమర్శించారు. కులమత ప్రాంత రాజకీయాలు పెరిగిపోయాయని, ఈ రాజకీయాల వల్ల యువత పెడదారి పడుతున్నారని, అందుకే స్వచ్ఛమైన రాజకీయాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల కోసం కొట్లాడేందుకు యువత పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. విద్య ఉపాధి ఉద్యోగాల కోసం యువత పోరాటాలకు రావాలని, యువతను పెడదారి పట్టించేందుకు సినిమాలు, సీరియల్స్, బెట్టింగ్ యాప్లు, సోషల్ మీడియా లాంటివి, వీటితో పాటుగా మద్యం మాదక ద్రవ్యాలు గుట్కా లాంటివి జీవితం చెడగొడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్ మోహన్ సింగ్ ఉప్పెర్ల ప్రశాంత్ సతీష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం బాధ్యత

**– ఇల్లందు ఎస్సై హసీనా**




ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-ఆపదలో ఉన్న మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం లక్ష్యమని ఇల్లందు ఎస్సై హసీనా అన్నారు. షీటీం అవగాహన సదస్సు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్సై హసీనా మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో ఆకతాయిల వేధింపులకు గురి అయ్యే మహిళలు వెంటనే 100 నెంబర్కు ఫోన్ చేసినట్లయితే మరుక్షణం అక్కడికి వచ్చి రక్షిస్తామని అన్నారు. రానున్న బతుకమ్మ, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగ సందర్భంగా దేవాలయాలకు, జాతరలకు వెళ్లే మహిళలు ధైర్యంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా వేధింపులకు, దొంగతనాలకు పాల్పడినట్లయితే తన సెల్ నెంబర్ 8712682071కు కాల్ చేసి చెప్పాలని సూచించారు. ముఖ్యంగా పండగల సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించే మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా బతుకమ్మ, దసరా వేడుకలలో జేబు దొంగలు, మహిళ స్వాచర్లు తిరుగుతుంటారని అన్నారు. ఆకతాయిలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హసీనా హెచ్చరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని గుడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హిమబిందువు ఆధ్వర్యంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా ఆప్తాల్మాలజిస్ట్ స్పెషలిస్ట్ ప్రతిభ ,డాక్టర్ హారిస్ 9వ వార్డు గ్రామాల ప్రజలకు మహిళలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యల పట్ల మెరుగైన వైద్య సేవ సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ మాట్లాడారు. స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం యూపిహెచ్సి గుడిపాడు గ్రామంలో నిర్వహించడం ద్వారా చుట్టుపక్కల గ్రామీణ మహిళలకు గృహనిలా ఆరోగ్యంపై దృష్టి పెట్టడం మహిళల ఆరోగ్యని మెరుగుపరచడం కుటుంబాలు సమాజ ఆరోగ్యంగా ఉండేలా చూడడం అవసరమైన మెరుగైన వైద్య సేవలు చికిత్సలు అందించడం జరుగుతునీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఓ,నాగమణి , భాస్కర్, సంధ్య,కోరేం రమేష్,గుడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాప్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాహితీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**-ఉత్సాహంగా పాల్గొన్న కళాశాల విద్యార్థినిలు**



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)- స్థానిక 15వ అవార్డులోని సాహితీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను శనివారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిగ్రీ విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతకమ్మ పాటలను ఆలపించారు. తంగేడు, కలవ పువ్వులు, గోగి ఇతర పువ్వులతో పేర్చిన బతుకమ్మలను ఓచోట పెట్టి చప్పట్లు కొట్టుకుంటూ చుట్టూ తిరుగుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ వేణు అధ్యాపకులు నరేష్, కృష్ణ, అర్జున్, ప్రభాకర్ ,స్వాతి సమైక్య తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ ప్రాంతం ముంపుకు కారణం ప్రభుత్వ అధికారులే

**-ముంపుకు గురి కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి**
**-బిఆర్ఎస్ మండల కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్**





భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే రామాలయం ప్రాంతాన్ని గోదావరి వరద ముంచిందని భద్రాచలం బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ అన్నారు.ఎడతెరిపి లేకుండా గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం అలర్ట్గా ఉండి బాధ్యతగా పనిచేయవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే రామాలయం విస్తా కాంప్లెక్స్, నిత్య అన్నదాన సత్రం ప్రాంతము వరద ముంపుకు గురైందని ఆయన ద్విజమెత్తారు.భద్రాచలం పట్టణ లోతట్టు ప్రాంతాల ప్రజల పట్ల ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా నిధులు కేటాయించి కరకట్ట నిర్మాణం, పట్టణంలోని బ్యాక్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే రామాలయం విస్తా కాంప్లెక్స్ ముంపు

**-ముంపుకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**
**-సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ..**



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)- గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తో గోదావరి వరద క్రమంగా పెరుగుతున్న అలర్ట్ గా ఉండవలసిన ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా విస్తా కాంప్లెక్స్, నిత్య అన్నదాన సత్రం ముంపుకు గురయ్యాయని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. కలకట్ట స్లూయిజులు, పట్టణ డ్రైనేజ్ బ్యాక్ వాటర్ సమస్యతో ముంపుకు సంబంధించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని, ఫలితంగానే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు కేటాయించి కలకట్ట అభివృద్ధి తో పాటు పట్టణంలోని బ్యాక్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.